తొలి సమయం
ఆదివారం , 28 - 12 -2025

# బయ్యారం మండలం నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య



**తొలి సమయం, బయ్యారండిసెంబర్, 27.**
తెలంగాణ రాష్ట్రంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా బయ్యారం మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచ్ లువార్డ్మెంబర్లు సన్మాన కార్యక్రమంలో భాగంగా బయ్యారం పంక్షన్ హాల్ నందు జరిగిన సన్మానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై నూతన సర్పంచ్ లకు సన్మానం చేసి, ముఖ్యమంత్రి సలహదారు వేం నరేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియ చేసిన ఇల్లందు నియోజకవర్గం శాసన సభ్యులు కోరం కనకయ్య. వారి వెంట ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మెన్ బానోత్ రాంబాబు, నాయకులు మూల మధుకర్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మెన్ బిజ్జా వెంకటేశ్వర్లు,టిడిపి మండల అధ్యక్షులు వడ్లముడికొటేశ్వరావు, సి పి ఐ నాయకులు శ్రీను,ముఖ్య నాయకులు కార్యకర్తలు,ఉప సర్పంచ్ లు,వార్డు మెంబర్లు తదితరులు పాల్గోన్నారు.

# దళ్ సింగ్, లక్కినేనిలను అభినందించిన కేటీఆర్




**తొలి సమయం, టేకులపల్లి డిసెంబర్, 27.**
ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ లో చేరిన ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు భూక్యా దళ్ సింగ్ నాయక్, టేకులపల్లి సోసైటీ మాజీ చైర్మన్ లక్కినేని సురేందర్ లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందించారు. శనివారం మహబూబాబాద్ జిల్లా పర్యటనకు విచ్చేసిన కేటీఆర్ కు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పరిచయం చేశారు. ఈ సందర్భంగా దళ్ సింగ్, సురేందర్ లు భద్రాచల రామాలయం నుంచి ప్రత్యేకంగా తెచ్చిన స్వామి వారి శాలువ, లడ్డు ప్రసాదాన్ని యువనేత కేటీఆర్ కు అందజేశారు. అనంతరం కేటీఆర్ ఇరువురు నేతలను అభినందిస్తూ.. మీ చేరిక బీఆర్ఎస్ కు మరింత బలం చేకూర్చిందని, రాబోయే రోజుల్లో ఇల్లందు నియోజకవర్గంలో బీఆర్ఎస్ ను తిరుగు లేని శక్తిగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ సందర్భంగా ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్ తదితరులు ఉన్నారు.